సంక్రాంతి శుభాకాంక్షలు..

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కాప్రా, జనవరి 13 : ఉప్పల్ నియోజకవర్గం, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో, విదేశాల్లో ఉన్న తెలుగువారందరికీ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు. శనివారం సైనిక్‌పురిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. తెలుగు ప్రజలందరికీ అష్టైశ్వర్యాలు సిద్ధించాలని, ఆయురారోగ్యాలతో జీవించాలని అభిలషించారు. పతంగులను జాగ్రత్తగా ఎగురవేయాలని ఎమ్మెల్యే కోరారు.

● జవహర్‌నగర్ : ప్రజలు ప్రశాంత వాతావరణంలో పండుగ జరుపుకోవాలని జవహర్‌నగర్ మేయర్ మేకల కావ్య సూచించారు. జవహర్‌నగర్ కార్పొరేషన్ ప్రజలకు ఆమె.. భోగి, మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. కార్పొరేషన్ ప్రజలు ఆనందోత్సవాల మధ్య, సకుటుంబ సమేతంగా పర్వదినాలను జరుపుకోవాలన్నారు. సంస్కృతి, సంప్రదాయాలను కోపాడుకోవాలని, పండుగలు ఐక్యమత్యాన్ని చాటుతాయన్నారు.

● ఉప్పల్, జనవరి 13 : చిలుకానగర్ డివిజన్ ప్రజలకు కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ శనివారం బోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. డివిజన్ ప్రజలు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నామని చెప్పారు.

ఆరెకటిక సామాజిక వర్గానికి అండగా..



బోయిన్‌పల్లి క్యాంప్ ఆఫీస్‌లో ఆరెకటిక సామాజికవర్గం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డితదితరులు

● మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి
● బొల్లారం డివిజన్‌లో పర్యటన.. సమస్యలు పరిశీలన

మల్కాజిగిరి, జనవరి 13: ఆరెకటిక సామాజిక వర్గానికి అండగా ఉంటామని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం బోయిన్‌పల్లిలోని క్యాంప్ ఆఫీసులో ఆరెకటిక సామాజిక వర్గాన్ని ఎస్సీ జాబితాలో చేర్చాలని కోరుతూ ఆ సంఘం నాయకులు ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే.. ఆరెకటిక సూర్యవంశం సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన.. అల్వాల్‌లోని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణాలను పరిశీలించారు. ఆ తర్వాత మచ్చబొల్లారం డివిజన్‌లోని బటన్ గూడ, బొల్లారం, మారుతీనగర్, లక్ష్మమ్మ ఎన్‌క్లేవ్ కాలనీల్లో పర్యటించి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ..బీఆర్ఎస్ ప్రభుత్వం కులవృత్తులను ప్రోత్సహించిదన్నారు. ఆరెకటిక వర్గాన్ని ఎస్సీ జాబితాలో చేర్పించడానికి కృషి చేస్తామన్నారు. కులవృత్తులు చేసుకుంటున్న వారు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని, దానికి తనవంతు సహకారం ఉంటుందని అన్నారు. అల్వాల్‌లో జరుగుతున్న దవాఖాన భవనాలను యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని, నిర్మాణ పనులను నాణ్యతలోపాలు లేకుండా అధికారులు పరిశీలించాలని సూచించారు. మచ్చ బొల్లారం డివిజన్‌లోని కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ, స్ట్రీట్ లైట్లు, నీటి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. సబ్ సెంటర్‌లో (వాక్సినేషన్ సెంటర్) విద్యుత్ కనెక్షన్ వేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డాక్టర్ రఘునాథ్ స్వామి, కూకట్‌పల్లి జోన్ డాక్టర్ రామ్‌కుమార్, డాక్టర్ ప్రసన్న, కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి, ఆరెకటిక సంఘం అధ్యక్షుడు గౌలికర్ రవీందర్, ప్రధాన కార్యదర్శి గౌలికర్ శైలేందర్, సలహాదారు ఆనంద్, యూత్ అధ్యక్షుడు దినేష్‌కుమార్, రాజేందర్, రాంకిషన్, సురేందర్, రామ్‌లాల్, బసంత్‌రావు, హరిశంకర్, ప్రవీణ్, సతీష్, హీరాలాల్, లక్ష్మణ్, దుర్గేశ్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ డోలి రమేశ్, రాజేష్‌కన్నగౌడ్, లడ్డు, ఢిల్లీ పరమేశ్, శోభన్, సంజీవరెడ్డి, మల్లేష్‌గౌడ్, శ్రీనివాస్, సాయిరాం గౌడ్, సత్యనారాయణ, అతిక్, పవన్, ప్రదీప్, సాయికిరణ్, మహేశ్ పాల్గొన్నారు.

పెద్ద చర్లపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యావలంటీర్లకు జీతాలు చెల్లిస్తున్న బీఎల్ఆర్ ట్రస్ట్ చైర్మన్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

అన్నివర్గాల సంక్షేమానికి బీఎల్ఆర్ ట్రస్ట్ కృషి

చర్లపల్లి, జనవరి 13 : అన్ని వర్గాల సంక్షేమానికి బీఎల్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని బీఎల్ఆర్ ట్రస్ట్ చైర్మన్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం చర్లపల్లి డివిజన్, పెద్ద చర్లపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యావలంటీర్లుగా పనిచేస్తున్న సునీత, మంజులకు ట్రస్ట్ ఆధ్వర్యంలో జీతాలు చెల్లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ పరిధిలో బీఎల్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని, ముఖ్యంగా పాఠశాలలను దత్తత తీసుకొని అభివృద్ధి చేయడంతోపాటు విద్యావాలంటీర్లను ట్రస్ట్ ఆధ్వర్యంలో నియమించి జీతాలు చెల్లిస్తున్నామని ఆయన తెలిపారు . ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి, విజయ్‌కుమార్, నాయకులు నేమూరి మహేశ్‌గౌడ్, ఎంకిరాల నర్సింహా, ఆనంద్‌రాజుగౌడ్, చెన్న య్యగౌడ్, మల్లేశ్ వంశరాజు, జాండ్ల ప్రభాకర్‌రెడ్డి, సత్తిరెడ్డి, రాంచందర్‌గౌడ్, రాజుగౌడ్, వివేక్, అనిల్‌కుమార్, నర్సింహాగౌడ్, బాల్‌రాజు, రవి, రాజు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

పల్లకీ సేవ..

ఘట్‌కేసర్, జనవరి 13 : పోచారం మున్సిపాలిటీ యంనంపేట్ శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివా రం పల్లకీసేవ ప్రత్యేక పూజా కార్యక్రమం వైభవంగా జరిగింది. ఆలయంలో ప్రతి శనివారం భక్తులు స్వామివార్ల ఉత్సవ విగ్రహాలతో పల్లకీ సేవ నిర్వహిస్తున్నారు. అందు లో భాగంగానే ఈఓ భాగ్యలక్ష్మి, పోచారం కమిషనర్ వి.వేమన రెడ్డి, మున్సిపాలిటీ చైర్మన్ బి.కొండల్‌రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ పి.రాజేష్ గౌడ్, సభ్యులు పల్లకిసేవ నిర్వహించారు.

భక్తిశ్రద్ధలతో గోదాదేవి కల్యాణం

మేడ్చల్ రూరల్, జనవరి 13 మేడ్చల్ మండలంలోని గౌడవెల్లి గ్రామంలో గల రామానుజ స్వామి దేవాలయంలో శనివారం గోదాదేవి కల్యాణాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా పండితులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి కల్యాణం చేయగా, గ్రామ మహిళలు ఒడిబియ్యం పోసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జగన్‌రెడ్డి, ఆలయ చైర్మన్ సత్యనారాయణరెడ్డి, ఉప సర్పంచ్ పెంటమ్మ, వార్డు సభ్యులు జ్యోతి, గణేశ్, ఉమారాజు, నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సంక్రాంతి సంబురాలు

ఉప్పల్ మినీ శిల్పారామంలో శనివారం సంక్రాంతి సంబురాలు ప్రారంభమైనాయి. గంగిరెద్దుల ఆటలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు, వెంకటేశ్వర నృత్యానికేతన్ ప్రతిభారాజ్ గౌడ్ శిష్య బృందం చే కూచిపూడి నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

- రామంతాపూర్, జనవరి 13

పతంగులు ఎగురవేస్తున్నారా.. జాగ్రత్త..

కీసర, జనవరి 13 : సంక్రాంతి నేపథ్యంలో పతంగులు ఎగురవేసేటపుడు జాగ్రత్తగా ఉండాలని కీసర విద్యుత్ ఏఈ మురళీకృష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మాంజాలు విద్యుత్ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లపై పడి ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని, బహిరంగ ప్రదేశాల్లో, మైదానాల్లో పతంగులను ఎగురవేయాలని సూచించారు. కాటన్, నైలాన్, లెనిన్‌తో చేసిన మాంజాలు వాడాలని, మెటాలిక్ మాంజా విద్యుత్ వాహకాలు కనుక అవి లైన్లపై పడ్డప్పుడు షాక్ కలిగే అవకాశం ఉందన్నారు. తడి వాతావరణంలో ఎగురవేయవద్దని, విద్యుత్ ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. బాల్కనీ నుంచి పతంగులు ఎగురవేయవద్దని, పిల్లలను గమనించాలని, తెగి కింద పడ్డ విద్యుత్ వైర్లను తాకవద్దని సూచించారు. విద్యుత్ వైర్ల మీద, విద్యుత్ పరికరాల మీద పతంగులు పడితే విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

శామీర్‌పేట, జనవరి 13 : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మాజీ ఎంపీ చాడా సురేశ్‌రెడ్డి అన్నారు. మహిళా శక్తి మై వాయిస్ సంఘం వ్యవస్థాపక అధ్యక్షురాలు ఎన్.హైమారెడ్డి ఆధ్వర్యంలో తూంకుంట మున్సిపాలిటీ పరిధిలోని హకీంపేట-సింగాయిపల్లిలో శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. కుమారి శిల్ప, కోమలి, మహేశ్వరితో పాటు పోటీల్లో పాల్గొన్న వారికి కన్సోలేషన్ బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఘట్‌కేసర్ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, సారంగపాణి, మహిళా శక్తి మై వాయిస్ సంఘం కోశాధికారి అంబటి రమేశ్ పాల్గొన్నారు.

రాములవారి అక్షింతల పంపిణీ..

ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అయోధ్య రాములవారి అక్షింతలను శనివారం నాచారంలోని కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ నివాసానికి వెళ్లి అందజేశారు. ఈ మేరకు అక్షింతల విశిష్టతను తెలియజేశారు. బీఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్, కట్ట బుచ్చన్న, నవీన్, నాగరాజు, దాసరి కర్ణ, గోపి, భాస్కర్ పాల్గొన్నారు. – ఉప్పల్, జనవరి 13

సకాలంలో పన్నులు చెల్లించాలి

మేడ్చల్, జనవరి 13 : ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించి, అభివృద్ధికి సహకరించాలని మేడ్చల్ మున్సిపాలిటీ చైర్మన్ టీఎస్‌వీఎస్ త్రిలోక్వేశ్వర్‌రావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజలు చెల్లించే ఇంటి పన్నులను ఆన్‌లైన్ ద్వారా, మీ-సేవ, గూగుల్ పే, ఫోన్ పే, అమెజాన్ పే ద్వారా చెల్లించవచ్చన్నారు. బకాయిలను నిర్ణీత సమయంలో చెల్లించకపోతే జరిమానా విధించడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదే విధంగా పట్టణంలోని వ్యాపారస్తులు, దుకాణా యజమానులు తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్స్‌లు తీసుకోవాలని, ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపారం నిర్వహించడం చట్ట విరుద్ధమన్నారు.

సన్మానం...

మేడ్చల్ రూరల్, జనవరి 13: జాతీయ స్థాయి స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డును కేంద్ర మంత్రుల చేతుల మీదుగా అందుకుని వచ్చిన గుండ్లపోచంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి, కమిషనర్ రాములును సన్మానించారు. మున్సిపల్ కౌన్సిలర్లు, స్థానికులు శనివారం వారిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు హేమంత్ రెడ్డి, బాల్‌రాజ్, వీణ సురేందర్ గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు జనార్దన్‌రెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక అలంకరణలో శ్రీవారు

ఆనంద్‌బాగ్ చౌరస్తాలోని శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో జరుగుతున్న ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా శనివారం శ్రీవారికి, శ్రీసంకట విమోచన ఆంజనేయ స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేపట్టారు. భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామివార్లను దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వెంకటరమణా చార్యులు, అర్చకులు తులసీ వెంకటరమణా చార్యులు , కార్యనిర్వాహణాధికారి రవీంద్రారెడ్డి, ఆలయ క్లర్కు సంద్ర సుధాకర్, భక్తులు పాల్గొన్నారు.

- నేరేడ్‌మెట్, జనవరి 13

21 నుంచి క్రీడా పోటీలు

నేరేడ్‌మెట్, జనవరి 13 : రిపబ్లిక్‌డేను పురస్కరించుకొని దిల్‌షుక్‌నగర్ లో షటిల్ బ్యాడ్మింటన్ టోర్నీలు జ రుగనున్నాయని దిల్‌షుక్‌నగర్ షటిల్ ప్లేయర్స్ అసోసియేషన్ చైర్మన్ సామ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈనెల 21 నుంచి 25 జీహెచ్ఎంసీ ప్లే గ్రౌండ్, ఎస్‌బీహెచ్ కాలనీ, దిల్‌షుక్‌నగర్‌లో జరగనున్నట్లు వారు తెలిపారు. వివరాలకు 9866331280 లో సంప్రదించాలన్నారు.

కార్యవర్గం ఏర్పాటు..

పీర్జాదిగూడ, జనవరి13: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఉప్పల్ డిపో టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (యూటీఏ) నూతన కార్యవర్గం ఎన్నికలు శనివారం స్థానిక కార్యాలయంలో ఎన్నికల కమిటీ కన్వీనర్ రాజారాం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఎన్నికలో గెలుపొందిన సభ్యులతో నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. నూతన అధ్యక్షుడిగా శ్రీనివాస్‌రెడ్డి, ప్రధానకార్యదర్శిగా డాక్టర్ ఆకుల వనజ, కోశాధికారిగా ఎం. సదానందం, ఉపాధ్యక్షులుగా ఎస్.శ్రీదేవి, కె.సతీష్‌కుమార్, కె.కొండల్‌రెడ్డి, ఎన్.క్రిష్ణారెడ్డి, ఎం. నర్సింహ, సహాయ కార్యదర్శులుగా విజయలక్ష్మి, లక్ష్మి, నర్సింహారెడ్డి, గియాసుద్దాన్, శ్రీనివాసులు, సైదులను ఎన్నుకున్నారు.

శానిటరీ వస్తువులు అందజేత

ఘట్‌కేసర్, జనవరి 13 : ఘట్‌కేసర్ మున్సిపాలిటీ కార్మికులకు శనివారం శానిటరీ వస్తువులను చైర్‌పర్సన్ ముల్లి పావనీ జంగయ్య యాదవ్ అందజేశారు. సంవత్సరానికి సరిపడా సబ్బులు, కొబ్బరినూనె, టవల్స్, చెప్పులు, యూనిఫాంలు అందజేశారు. వైస్ చైర్మన్ మా ధవ రెడ్డి, కౌన్సిల ర్లు వెంకట్‌రెడ్డి, న ర్సింగ్‌రావు పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభానికి నిప్పు ..

మేడ్చల్, జనవరి 13 : మేడ్చల్ పట్టణం, రాఘవేంద్రనగర్ కాలనీలోని రాఘవేంద్ర స్వామి ఆలయం వద్ద విద్యుత్ స్తంభానికి శనివారం నిప్పంటుకున్నది. ఆలయ పరిసర ప్రాంతాల్లో పోగైన చెత్తను విద్యుత్ స్తంభం కిందికి చేర్చారు. చెత్తకు నిప్పు పెట్టడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి.. వైర్లకు అంటుకోవడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. స్థానికులు గుర్తించి, మంటలను ఆర్పివేశారు.

ప్రభుత్వ పథకాలు అందాలి..

ఘట్‌కేసర్ రూరల్, జనవరి 13 : కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికీ అందించాలనే లక్ష్యంతోనే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహిస్తున్నట్లు ఘట్‌కేసర్ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు శనివారం మండల పరిధి మర్రిపల్లిగూడలో వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా కేంద్ర ప్రభుత్వ పథకాలను వీడియో రూపంలో చూపించినట్లు తెలిపారు.

గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రస్తుతానికి లేనట్టే..!

● ఈ నెల 30న ముగియనున్న సర్పంచ్‌ల పదవీ కాలం ● ఏ నిర్ణయం తీసుకోని కాంగ్రెస్ ప్రభుత్వం

మేడ్చల్, జనవరి 13 (నమస్తే తెలంగాణ): గ్రామ పంచాయతీల ఎన్నికలు ప్రస్తుతానికి లేనట్టుగానే కనిపిస్తోంది. ఈ నెల 30న సర్పంచ్‌ల పదవీ కాలం ముగియనున్న నేపథ్యంలో ప్రభుత్వం ఎన్నికలపై ఎలాంటి నిర్ణయం తీసుకోవపోవడంతో పంచాయతీ ఎన్నికలు ఆలస్యం కానున్నాయి. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో 61 గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరుగాల్సి ఉన్నది. ఎన్నికలు ఆలస్యంకానున్న క్రమంలో గ్రామపంచాయతీలకు ప్రత్యేకాధికారులను త్వరలోనే ప్రభుత్వం నియమించే అవకాశం ఉంది. కాగా.. కాంగ్రెస్ ప్రభుత్వం ఆదేశం మేరకు మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా డీపీవో కార్యాలయ అధికారులు గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ అధికారులు, సిబ్బంది జాబితాను సిద్ధం చేసిన విషయం విధితమే. జిల్లాలో గ్రామపంచాయతీల ఎన్నికలకు అవసరమయ్యే 606 పోలింగ్ కేంద్రాలు, 16 వందల మంది సిబ్బందిని సిద్ధం చేసి ఉంచారు. అయితే గ్రామపంచాయతీ ఎన్నికలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోకపోవడంతో.. పార్లమెంట్ ఎన్నికల తర్వాతే సర్పంచ్‌ల ఎన్నికలు జరిగే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు

అలియాబాద్ గ్రామపంచాయతీ కార్యాలయం

పార్లమెంట్ ఎన్నికలపైనే దృష్టి..!

త్వరలోనే జరగనున్న పార్లమెంట్ ఎన్నికలపైనే ప్రధాన పార్టీలు దృష్టి సారించాయి. వచ్చే ఫిబ్రవరి చివరివారంలో పార్లమెంట్ ఎన్నికలకు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు భావిస్తున్నాయి. దీంతో పార్లమెంట్ ఎన్నికలపై బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీలు వ్యూహరచన చేస్తున్నాయి. కాగా.. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా యంత్రాంగం పార్లమెంట్ ఎన్నికల పనుల్లో నిమగ్నమైంది.

అండగా ఉంటాం.. ఆందోళన చెందవద్దు

నేరేడ్‌మెట్, జనవరి 13 : గౌతం నగర్ డివిజన్ పరిధిలోని జయగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థాన స్థలంలో నిర్మించుకొని నివాసం ఉంటున్న ఇండ్లను ఇటీవల దేవాదాయ శాఖ అధికారులు సీజ్ చేసిన విషయం తెలిసిందే.. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్ మేకల సునీత రామ్‌యాదవ్ అధికారులతో మాట్లాడి .. ఇండ్ల సీజ్‌ను ఆపివేసి.. కోర్టు స్టే తీసుకువచ్చారు. ఈ మేరకు శనివారం కార్పొరేటర్ ఆధ్వర్యంలో జైగిరి లక్ష్మీనరసింహ స్వామి నివాసబాధితులు బోయిన్‌పల్లిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నివాసం ఉంటున్న బాధితులు ఆందోళనకు గురికావద్దని, వారికి తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

సీఎంఆర్‌లో ఫ్రెషర్స్ డే..

మేడ్చల్, జనవరి 13 : గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ కండ్లకోయలోని సీఎంఆర్ సెట్‌లో శనివారం సంక్రాంతి పండుగ, ఫ్రెషర్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణను రంగు రంగుల రంగవల్లులతో తీర్చిదిద్దారు. బోగి మంటలు వేసి, కోలాటం ఆడారు. సీఎంఆర్ కార్యదర్శి గోపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ వీఏ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

నాయకులు, కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్

చర్లపల్లి, జనవరి 13 : నాయకులు, కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్ నిలుస్తుందని మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవిలు పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్ మధుసూదన్‌రెడ్డినగర్ అధ్యక్షుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ధనుంజయ్యగౌడ్ మృతి చెందగా.. వారు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి.. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగిళ్ల బాల్‌రెడ్డి, కనకరాజుగౌడ్, బొడిగె ప్రభుగౌడ్, సానెం రాజుగౌడ్, సత్యనారాయణ, సురేశ్‌రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, హరినాథ్, మురళి, నగేశ్ పాల్గొన్నారు.

11న బ్రాహ్మణులకు ఉచిత సామూహిక ఉపనయనం

మల్కాజిగిరి, జనవరి 13: శ్రీ వాగ్దేవి సంస్కృత భారతి, శైవమహాపీఠం(జంట నగర శాఖ) సంయుక్త ఆధ్వర్యంలో బ్రాహ్మణులకు సామూహిక ఉపనయనం ఉచితంగా నిర్వహిస్తున్నామని సంస్థ వ్యవస్థాపకులు శివశ్రీ నిర్మల సంధ్య, అంబికనాథ శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 11న మల్కాజిగిరి సర్కిల్ దీన్‌దయాళ్‌నగర్‌లోని విజయ వినాయక దేవాలయంలో నిర్వహిస్తామని తెలిపారు. ఆసక్తి గలవారు జనవరి 16లోపు పేరు వివరాలను ఫోన్ : 9948643494లో తెలపాలని కోరారు.

నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు దూరం

శామీర్‌పేట, జనవరి 13 : ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలకు దూరంగా ఉండవచ్చని ట్రాఫిక్ ఏసీపీ వెంకట్‌రెడ్డి అన్నారు. జీనోమ్ వ్యాలీలో ఉన్న నియోవంటేజ్ ఫార్మా కంపెనీ కార్మికులకు ట్రాఫిక్ నిబంధనలపై శనివారం అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రమాదాలకు ప్రధాన కారణం నిబంధనలు పాటించకపోవడమే అన్నారు. రాంగ్‌రూట్లో వెళ్లడం, మద్యం తాగి వాహనాలు నడపటం, హెల్మెట్‌లు ధరించకపోవడం, పరిమితికి మించి వాహనాల్లో వెళ్లడం, తదితర కారణాలతో ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. కార్మికులు విధిగా నిబంధనలు పాటించడమే కాకుండా మరికొంత మందికి అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ హనుమాన్ గౌడ్, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ్– 2023 పారిశుధ్య విభాగంలో జాతీయ అవార్డు అందుకున్న కాప్రా సర్కిల్ జీహెచ్ఎంసీ ఎస్ఎఫ్ఏ మంజులను శనివారం ఏఎస్‌రావునగర్ డివిజన్ వార్డు కార్యాలయంలో సన్మానిస్తున్న పారిశుధ్య విభాగం ఎస్ఎఫ్ఏలు – చర్లపల్లి, జనవరి 13

మర్రి చెన్నారెడ్డికి నివాళి

మల్కాజిగిరి, జనవరి 13: మాజీ ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి చిరస్మరణీయులని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే ఆకుల రాజేందర్ అన్నారు. శనివారం చెన్నారెడ్డి జయంతి సందర్భంగా ఇందిరాపార్కులోని ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంజీవరెడ్డికి మాతృవియోగం..

బోడుప్పల్,జనవరి13 : బోడుప్పల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డికి మాతృవియోగం కలిగింది. సంజీవరెడ్డి మాతృమూర్తి మంద వెంకటమ్మ(85) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం తుది శ్వాస విడిచారు. సమాచారం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి సంజీవరెడ్డి ఇంటికి చేరుకుని పార్థీవ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులకు ప్రగాఢసానుభూతి తెలిపారు. అనంతరం జరిగిన అంత్యక్రియల్లో మేయర్లు సామల బుచ్చిరెడ్డి, వెంకట్‌రెడ్డి, కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

వివేకానంద యువతకు ఆదర్శం

మల్కాజిగిరి, జనవరి 13 : స్వామి వివేకానంద యువతకు ఆదర్శమని మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ అన్నారు. శనివారం పద్మావతి ఫంక్షన్ హాల్‌లో స్వామి వివేకానంద జయంతినిని పురస్కరించుకొని జాతీయ యువ దినోత్సవం నిర్వహించారు. కార్పొరేటర్ క్యాసం రాజ్యలక్ష్మి, వీకే మహేశ్, నవీన్, సూర్యప్రభాస్, రవీంద్రనాథ్, అరుణ్, సునీతా రామ్మోహన్ పాల్గొన్నారు.

సందడిగా సంక్రాంతి ముగ్గుల పోటీలు

ఆదిత్యనగర్‌లో సంక్రాంతి ముగ్గుల పోటీలను పరిశీలిస్తున్న కేసీసీ ప్రతినిధులు, ముగ్గుల పోటీల నిర్వాహకులు అశోకా మల్టీస్పెషాలిటీ రిహాబిలిటేషన్ సెంటర్ ప్రతినిధులు

కాప్రా, జనవరి 13: గాంధీనగర్‌లో యాత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గులపోటీలకు మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కార్పొరేటర్ స్వర్ణరాజు శివమణి, కాంగ్రెస్ యువనాయకులు విఠల్ నాయక్ సారథ్యంలో జరిగిన పోటీల్లో విజేతలకు బహుమతులను ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి ఇచ్చారు. విజేతలు పి.అర్చన, ఎన్.శిరీష, రజనీలు నగదు బహుమతులు అందుకున్నారు. ఆదిత్యనగర్ పార్కులో అశోకా మల్టిస్పెషాలిటీ రిహాబిలిటేషన్ సెంటర్ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారు. విజేతలను కేసీసీ అధ్యక్షుడు ఎన్.సంజీవరెడ్డి, నిర్వాహక ప్రతినిధులు డాక్టర్ రాహుల్ గుల్వే, డాక్టర్ కిరణ్‌కుమార్ గుల్వే, డా.సచిన్‌కుమార్ , డా. నవిత రాహుల్ గుల్వే అభినందించారు.

దశదిన కర్మ
కీ॥ శే॥ రాగం ప్రభాకర్ యాదవ్
D.O.B.